# ఆంధ్రా బోస్టన్

## 1

మా పట్నమేమీ బోస్టన్‌కి తీసిపోదు. అసలామాటకొస్తే భారతదేశమే అమెరికాతో పోటీపడుతున్నది. ప్లై ఓవర్ బ్రిడ్జ్‌స్ బ్రిడ్జ్ కిందిగాపోయే వాహనాలూ కనబడతాయి. వేషభాషలూ, ఆచార వ్యవహారాలూ రైలుపట్టాలలాగా, నేరాలకు, క్రైమ్‌కి లోపమేమీలేక, ప్రగతి సంపాయిస్తున్నట్టే, చిత్రాలు తీసేందుకు సుందరదృశ్యాలూ, కథా వస్తువులూ కో కొల్లలు.

చిన్నలోపమేమిటంటే, భారతీయులు పిన్నా పెద్దా, అమెరికావెళ్ళాలని వుత్సాహిస్తుంటే, వుబలాడబడుతుంటే, అమెరికన్స్ టూరిజమ్ ద్వారా భారత్‌వచ్చి వెళ్తున్నారుగానీ భారత్‌లో స్థిరపడాలని వుత్సాహించరు.

నిశితంగా చూస్తే బ్రిటన్‌లోని మేధావులే అమెరికామీద కన్నుంచుతున్నారు. ఆ బ్రిటిష్‌దీవులు వారిని ఆపాలని ఆంక్షలు పెడుతున్నాయి. నిత్యనూతనత్త్వం, బంగారం, స్వేచ్ఛ అలా అందరినీ ఆకర్షిస్తాయి, అమెరికాలోని పెద్ద యిబ్బంది యేదోఒక జాబ్‌కొట్టటం. అమెరికను లేమంత తెలివి హీనులుగాదు. అంత తేలిగ్గా జాబ్‌లోయిరుక్కోనివ్వరు. అనేక టెస్టులకు తట్టుకుంటారా లేదా చూస్తారు.

ఒకవిధంగా భారత్ అనుకరిస్తున్నట్టే వున్నది మరిచూస్తే ఒకగొప్ప అధ్యాపకుడు, ఆహ్వానింపబడి, అమెరికా వెళ్లివచ్చి చెప్పినదేమనగా, అక్కడ ఒక్కొక్క కళాశాలా ఒక్కొక్క పరిషత్తులాగా వుంటుంది. అయితే ప్రేమాభిమానాలు తక్కువే.

లావాదేవీలూ, చట్టమూ, బిజినెస్సూ బాగాదర్శనమిస్తాయి. నాగరికత ముదిరి, అమ్మమ్మా నానమ్మా, మూడోతరం వారిని ముద్దుచేసుకోటం కనబడదు రెండోతరమే యవ్వనంలో అడుగు పెట్టగానే యెవరికివారే అని వాదిస్తారు. ఇంకోవింత యేమంటే కొంతమంది అధ్యాపకులకే భారత్ అనేది భూభాగంపై యెక్క డున్నదో తెలియదు. మరికొంతమందికి, బౌద్ధం యిప్పటిర భారత్‌లోనే వున్నదని, మహానుభావులు దానిని ప్రేమతో గాకీ వ‹తో ఆలింగనం చేసుకున్నాడనీ, దయతో నిర్వాసితులకూ కాందిశీకులకు భారతమాత ఆశ్రయమిస్తుందనీ తెలియదు. భార తీయులు బార్బరస్ పీపుల్, ప్రిమిటివ్ ఐడియాస్ బౌద్ధాన్ని తరిమేశారు అని నాయెదుటేఅంటే నేను తెలియజెప్పాను. సర స్వతీ నదిలాగా అంతర్లీనమై నడుస్తున్నదని. ఇంకా సున్ని తంగా బౌద్ధం కొత్తగా యేమీచెప్పలేదు. అంతకుముందున్న మంచిపద్ధతులు మరుగున పడిపోతూంటే మళ్లావాటిని పైకితెచ్చి రాజాదరణవల్ల వ్యాప్తి చేసారు. అంటే తలలూపుతూ ఒప్పుకున్నారు. అని తన అమెరికా యాత్రావిశేషాలు నవ్వుతూచెప్పాడు.

మా పట్నంలోనూ విమానాశ్రయ మున్నది. సముద్ర తీరాన సుందర దృశ్యాలున్నాయి, విమానాశ్రయం కిటకిట లాడుతూ వుంటుందంటే పట్నంలో ధనికులున్నారని, రెండోది ఓడరేవు, ఔటర్‌హార్బర్ కట్టాక దీని గొప్పతనం యినుమ డించింది. లోడింగ్ అండ్ అన్‌లోడింగ్‌లో అగ్రస్థానమున్నదని అంటున్నారు, రాత్రిపూట బీచ్‌వెంట నడుస్తుంటే దీపాలతో ఆక ర్షిస్తు దాదాపు పన్నెండు ఓడలదాకా దూరాన కన్నుల పండగ చేస్తు కానవస్తాయి, యుద్ధనౌక వస్తుంది.

కార్పొరేషన్ యేర్పడ్డాక, నగర నిర్మాణం చకచకాముందుకు నడుస్తున్నది. బీచ్‌రోడ్ కిరువైపులా, పార్కులూ దేవాలయాలూ, హోటాలూ్ా, ఫ్రైడ్‌ఫిష్ కార్నర్లూ్ా, రెస్టారెంట్లూ్ా, పార్లర్లూ్ా, తినుబండారాలు విక్రయించే తోపుడుబళ్లూ, సిమెంట్ బెంచీలు, గొడుగులు, వాహనాలాపే చోట్లూ దర్శనమిస్తాయి. హాట్‌ఫుడ్, క్వాలిటీఐస్‌క్రీమ్ అందుతాయి. పిల్లలకోసం, పెద్దలకోసం బొమ్మలూ ఉన్నాయి, వాహ్యాళికెళ్లినా, రాత్రిపడినా తినటానికి, తాగటానికేమీ యిబ్బందిలేదు. సాఫ్ట్‌డ్రింకులు బోండాలూ, కాల్చిన మొక్కజొన్న, అలూబోండా, పూరీ కూరా శాకాహారం, మాంసాహారం కొనుక్కోవచ్చు, డబ్బు పట్టుకెళ్లాలి అంతే, సిటీబస్సులు, ఆటోలు అందుతాయి.

రకరకాల దుస్తులతో అన్నిరాష్ట్రాలవారూ కనువిందు చేస్తారు, అప్పుడప్పుడు విదేశీయులూ దర్శన మిస్తారు.

షూటింగ్‌జరుపుకోడానికి సినీపరిశ్రమ వారొస్తారప్పుడప్పుడు డాల్ఫిన్‌హాటల్ ఆకర్షించటమేగాక ధనికులౌనా కాదా తెలుసు కుంటుంది. అంతా మోడరన్ పద్ధతిమీద నడుస్తున్నది. గెట్టు గెదర్లూ, వెడ్డింగ్, మీటింగ్, రిసెప్షన్, కొనుగోలుకు అన్నిటికీ అనువైనహోటల్.

పట్నానికి వచ్చినవారు సైట్ సీయింగ్‌కి వెళ్ళచ్చు వినోదయాత్రాస్థలాలూ, అరకులోయా, పవిత్రస్థలాలూ, శ్రీకూర్మం, అరసవిల్లి, అన్నవరం, సింహాచలం, కైలాసగిరి టూరిజమ్‌ని వృద్ధి జేసినాయి, ఆకాశహర్మ్యాలు వేస్తున్నాయి.

పెరిగిపోతూ వ్యాపిస్తున్న వ్యాపారం, ఇండస్ట్రియల్ యెస్టేట్, ఆలయాలు అన్నిమతాలవారినీ చూడచ్చు.

పట్నమే దినదిన ప్రవర్ధమానంగా పెరిగిపోతున్నది. శీతలకేంద్రాలు, పాలసరఫరా, థియేటర్సు, క్లినిక్స్, నర్సింగ్ హోమ్స్, హాస్పటల్స్, కార్లసంఖ్య, ద్విచక్ర శకటాలసంఖ్య పెరిగిపోతున్నది.

విశ్వకళా పరిషత్తు, దాని అనుబంధ కళాశాలలు కోచింగ్ సెంటర్స్, ప్రవేట్ ఎంటర్ ప్రెజెస్, క్లబ్బులూ, అకాడెమీలు ఉన్నాయి. ఉత్సవాలు, ఆరాధనలు జరుగుతాయి వాటిలో.

విపణివీథి కలకలలాడుతూ వుంటుంది. రెడీమేడ్‌దుస్తులు జీన్‌క్కార్నర్, ఆప్కొపాజక్స్, చేనేతవస్త్రాలయాలు, బోటిక్స్ హాంగర్స్‌కి వేలాడుతూ గౌనులు, వెలలు చెప్తూ పాంటుషర్ట్ గుడ్డలషాపులు, కంచి, బనారసే, నైలెక్సు, నైలాన్, రెయాన్ అన్నిరకాల చీరలు, కనబడతాయి. ఫుట్‌ఫాట్‌మీద వున్నివి నూలువి అమ్ముతూ సిక్కిమ్ యితర రాష్ట్రాలవారూ ఉంటారు. ఇవికాకతరుచూ ఎక్జిబిషన్ కంసేల్ అని పెడతారు.

అలాగేపాదరక్షలు అనేకరకాలఅంగడులు సూపర్‌బజార్ సూపర్‌మార్కెట్, సూపర్‌కేక్‌షాప్‌లో అన్నిపిట్లాలు కట్టి యిస్తారు ఇంటికి తెచ్చుకు తాపీగా తినచ్చు.

ఫోటోప్రదర్శన, చిత్రకళాప్రదర్శన, నృత్యం, ఫిల్ సంగీతం వినిపించే మ్యూజికల్‌నైట్స్ ఉంటాయి.

వుడాపార్క్ వృద్ధిఅవుతున్నది. అప్పుఘర్, బోట్‌విహార్ రోలర్‌స్కేటింగ్, సంగీతం వినిపించే పౌంటెన్స్, ఉయ్యాలలు అన్నీ ఉంటాయి. వాహ్యాళికి వెళ్లచ్చు, యెంజాయ్‌చేయచ్చు

బోస్టన్‌లో జిప్సీలు పాన్సీనగలమ్ముతూ కనిపిస్తారు.

మా పట్టణంలోనూ, నకిలీనగలు, తావళాలు, స్కార్ఫ్స్ వుడత, చిలకలు, అలంకార సామగ్రి అమ్ముతూ అడివిజాతి వారూ, కొండజాతివారూ కంటబడతారు.

రకరకాల బాంకులున్నాయి. రొక్కం వేయచ్చు, తీయచ్చు.

బోస్టన్ ఆకర్షించినట్టే మా పట్టణమూ జనులనాకర్షిస్తు న్నది. స్థలాలు ఆక్రమించి, కొండలమీదికిపాకుతూ, పాకలు వేసుకుని, కూలిపనికెళ్తూ జీవించే కూలీలూ, స్టెయిన్‌లెస్‌స్టీలు సామానూ, ప్లాస్టిక్‌సామానూ, బట్టలుతీసుకుని యిచ్చే వ్యాపారం చేసుకునేవారూ, ఆటోలూ, సైకిల్‌రిక్షాలు నడిపేవారూ, యూని యస్లు, పిల్లల్ని పొద్దున్నే సూళ్లకి తీసికెళ్ళేపనులు కల్పించు కుని, ఆటోలూ, సైకిల్‌రిక్షావాలాలూ, పాలుసరఫరా చేసేవారూ, పాలపొట్లాలు అమ్మేవారూ, కాబూలీలు గూడా పట్నంలో స్థిర పడుతున్నారు తప్పితే తిరిగి వెళ్లిపోవటం లేదు.

స్త్రీ సమాజాలూ, స్త్రీలకై ప్రత్యేక బస్సూ, స్త్రీకండక్టర్లూ టైమ్ ప్రకారం పనిచేసి వెళ్లిపోయే పనివారూ కనిపిస్తారు.

విదేశాలు వెళ్లొచ్చి, మోడరన్ పద్ధతులమీద వ్యాపారం పెట్టి వృద్ధి చెందుతున్నారు. వారికై కొత్త వ్యాపార బిల్డింగ్స్ లేచాయి. మాపట్నం బోస్టల్‌కేమీ తీసిపోదు.

— (౦) —